08ATP01_08ATP01.qxd 01-07-2025 PM 11:49 Page 1



# ఘనంగా సి.ఐ. జన్మదిన వేడుకలు



**సీఐ బోయ శేఖర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు సభ్యులు**

డి.హిరెహాళ్, జులై 1, ప్రభాతవార్త

సత్యసాయి జిల్లా గోరంట్ల సీఐ శేఖర్ కు రాయదుర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు నాయకుల బండి క్రిష్టప్ప స్వగృహంలో కార్యదర్శి ఎన్ టి సిద్దప్ప, ఉపాధ్యక్షులు మనకన్న సభ్యులతో కలిసి ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. మంగళవారం సీఐ జన్మదినం కావడంతో రాయదుర్గం నియోజకవర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి సభ్యులతోపాటు పట్టణంలోని లక్ష్మీ బజార్లో ఉన్న లక్ష్మీనారాయణ హమాలి యూనియన్ సభ్యులు నాగరాజు సభ్యులతో కలిసి సమీక్షగా జన్మదిన వేడుకలు నిర్వహించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పూలమాల, శాలవాలు, బొకేలు అందజేస్తూ సిఐ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ ఆ భగవంతుడు మీకు ఆయురారోగ్యాలు సుఖసంతోషాలు కలుగజేస్తూ మీ కుటుంబానికి అండగా ఉండాలని కోరుకుంటున్నామని వారు దీవెనలు అందించారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి సంక్షేమ సేవా సమితి మీడియా సలహాదారులు బోయపాటి ప్రకాష్, సభ్యులు గుండమేస్త్రి మారెన్న, తిప్పేస్వామి, ట్రాక్టర్ తిప్పేస్వామి, హమాలి సభ్యులు అంజన్నయ్య, గంగాధర్, బండి నాగరాజు తదితరులు, మిత్రులు కణేకల్ మండలం వైసిపి మండల కన్వీనర్ మారెన్న, నాగరాజు, విశ్రాంతి ఉద్యోగి గొల్ల గోపాల్, బీమరాజులు తదితరులు పాల్గొన్నారు.

# వైద్యులకు ఘన సత్కారం..!



వైద్యులను సత్కరిస్తున్న రోటరీ క్లబ్ సభ్యులు

ధర్మవరం రూరల్ జూలై 1 ప్రభాతవార్త

జాతీయ వైద్యుల దినోత్సవం పురస్కరించుకొని ప్రభుత్వ ఆసుపత్రిలోని వైద్యులను రోటరీ క్లబ్ వారు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ వారు మాట్లాడుతూ రోగాన్నిబట్టి చక్కటి వైద్య చికిత్సలతో పాటు ఉచితంగా మందులను ఇస్తూ వారి ఆరోగ్యం కొరకు సేవలు అందించడం మరువలేనివని కొనియాడారు.వైద్యం అంటే వృత్తిగా కాకుండా ప్రాణం నిలిపే బాధ్యతగా భావించే వైద్యుల యొక్క రుణం ఎవ్వరు తీర్చలేనిది అని తెలిపారు.ప్రభుత్వ ఆసుపత్రి సూపరెంట్ తిపేంద్ర నాయక్, డాక్టర్ మాధవి, వైద్యులు సిబ్బంది తరఫున రోటరీ క్లబ్ కు హృదయపూర్వక శుభాకాంక్షలు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రత్నశేఖర్ రెడ్డి, గట్టు హరినాథ్, మనోహర్ గుప్తా, కృష్ణమూర్తి, పెద్దారెడ్డి , జయ సింహ, రామకృష్ణ, శివయ్య, శ్రీనివాసులు, చందా జయచంద్ర తదితరులు పాల్గొన్నారు.

# కోటలోని నాగులబావిని శుభ్రపరిచిన మున్సిపల్ సిబ్బంది



నాగులబావిని శుభ్రపరుస్తున్న దృశ్యం

గుత్తి, జూలై 1 ప్రభాతవార్త

మొహరం వేడుకల పురస్కరించుకొని మున్సిపల్ కమీషనర్ జబ్బార్‌మియా ఆధ్వర్యంలో మున్సిపల్ సిబ్బంది పురాతన నాగులబావిని శుభ్రపరిచారు. ఈ బావిలో హిందువులు, ముస్లింలు పవిత్రంగా పూజించుకునే పీర్లు లభ్యమయ్యాయి. దీంతో ఉత్సవాల సందర్భంగా ఆ బావిలో పీర్లను శుభ్రపరిచి ఆయా మకానాల్లో కొలువు తీరుస్తారు. పిచ్చి మొక్కలతో దుర్గంధ భరితంగా మారిన బావిని మున్సిపల్ సిబ్బంది మంగళవారం శుభ్రపరిచారు. కాగా ఉత్సవాలను పురస్కరించుకుని హిందూ, ముస్లింలు ఆరాధ్యంగా భావించే భారీ ఇమాం పెట్టెను పురవీధుల గుండా ఘనంగా ఊరేగించారు. కోట నుండి చర్చి మీదుగా చావడి వరకు వేలాది మంది భక్తుల నడుమ ఈ ఊరేగింపు కొనసాగింది.

# ఘనంగా మాజీ మంత్రి లక్ష్మీదేవమ్మ జయంతి



లక్ష్మీదేవమ్మ విగ్రహానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

కంబదూరు, జూలై 01, ప్రభాతవార్త

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి, మాజీ సి డబ్ల్యూసి మెంబర్ దివంగత ఎం. లక్ష్మీ దేవమ్మ జయంతిని కంబదూరు మండల కేంద్రంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మీదేవమ్మ కోడలు వైసిపీ మహిళా నేత చందన శివాజీ స్థానిక నాయకులతో కలిసి కేక్ కట్ చేసి,ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ కళ్యాణదుర్గం నియోజవర్గానికి మాజీ మంత్రి లక్ష్మీదేవమ్మ చేసిన సేవలు మరువలేనివని వారు కొనియాడారు.ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు , అభిమానులు పాల్గొన్నారు.

# కర్తనపర్తిలో పొలం పిలుస్తుంది కార్యక్రమం



సమావేశంలో మాట్లాడుతున్న ఏఓ మహేష్

కంబదూరు, జూలై 01, ప్రభాతవార్త

కంబదూరు మండలం కర్తనపర్తి గ్రామంలో మండల వ్యవసాయ అధికారి మహేష్ ఆధ్వర్యంలో మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా రైతులతో సమావేశం నిర్వహించి ప్రస్తుత పంటల స్థితిగతులను తెలుసుకొని వేరుశన యాజమాన్య పద్ధతులను ఆయన వివరించారు. ప్రధానంగా అన్నదాత సుఖీభవ ఈ కేవైసీ పెండింగ్ ఉన్న రైతులు వెంటనే రైతు సేవ కేంద్రాలను సంప్రదించి ఈ కేవైసీ పూర్తి చేసుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు , రైతులు పాల్గొన్నారు.

# పరిశ్రమల స్థాపనతో జీవన ప్రమాణాలు మెరుగు.. ఆర్డీవో



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీవో వసంత బాబు



ఆందోళన వ్యక్తం చేస్తున్న రైతు మారెన్న

డి. హిరెహాళ్, జులై 1, ప్రభాతవార్త

పరిశ్రమల స్థాపనతో మానవుల జీవన ప్రమాణాలు మెరుగవుతాయని ఇది అభివృద్ధికి నాంది అని అందులో భాగంగా ధనలక్ష్మి స్పాంజ్ ఐరన్ పరిశ్రమ యాజమాన్యం రూ 500 కోట్లతో 94.2 3 ఎకరాలలో పరిశ్రమను ఏర్పాటు చేయడం జరుగుతుందని కళ్యాణదుర్గం రెవెన్యూ డివిజనల్ అధికారి వసంత బాబు పేర్కొన్నారు. మంగళవారం డి. హిరెహాళ్, బొమ్మనహాళ్ మండలాల సరిహద్దుల్లోని హిర్దెహాల్, పులకుర్తి, నెమకల్లు గ్రామాల పరిధిలో ధనలక్ష్మి స్పాంజ్ ఐరన్ పరిశ్రమ స్థాపన కోసం పరిశ్రమ యజమాన్యం అధికారుల సమక్షంలో పర్యావరణ పరిరక్షణ పై ప్రజా వేదిక నిర్వహించారు. ఈ ప్రజాభిప్రాయ సేకరణ సమావేశంలో ఆర్డీవో మాట్లాడుతూ గ్రామాలు, పట్టణాల్లో విరివిగా పరిశ్రమలు స్థాపించినట్లయితే ప్రత్యక్షంగా, పరోక్షంగా నిరుద్యోగులతోపాటు ఎంతోమందికి ఉద్యోగ అవకాశాలు, ఉపాధి కలుగుతోందని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. " రైతులు, స్థానిక యువకులు ఆందోళన" ధనలక్ష్మి స్పాంజ్ ఐరన్ పరిశ్రమ ఏర్పాటుచేసిన పర్యావరణ పరిరక్షణ ప్రజాభిప్రాయ సేకరణలో జాజరకల్లు, పులకుర్తి, నేమకల్లు పంచాయితీల సర్పంచులు శ్రీనివాస్ రెడ్డి, దొనప్ప, పరమేశ్వరప్పలు మాట్లాడుతూ పరిశ్రమ స్థాపనతో సంతోషంతోపాటు బాధ కూడా కలుగుతోందని అభిప్రాయం వ్యక్తం చేశారు. రైతు షణ్ముఖ మాట్లాడుతూ పరిశ్రమల నుండి వెలువడే కాలుష్యం పంటలపై ప్రభావం తీవ్ర ప్రభావం చూపుతూ తమ జీవన ప్రమాణాలపై దెబ్బతీస్తూ తమను అప్పులపాలు చేస్తున్నాయని, తమకు వ్యవసాయంతో పాటు ప్రధాన ప్రత్యామ్నాయం గొర్రెలు, మేకలు పెంపకమని పరిశ్రమల నుండి వెలువడే కాలుష్యంతో వర్షపు నిలువ నీరు తాగి, కలుషితమైన గడ్డి తిని ప్రతి ఏటా వందలాది గొర్రెలు మృత్యువాత పడుతున్నాయని, దీంతో తమకు లక్షల్లో నష్టాలు సంభవిస్తున్నాయని పరిశ్రమను స్థాపించవద్దని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ప్రజాభిప్రాయ సేకరణలో పరిశ్రమ సిబ్బంది మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు అవసరమైన నూతన సాంకేతికపరమైన ఏర్పాట్లు చేపడుతామని, ఈ పరిశ్రమ స్థాపనతో రైతుల పంటలకు, ప్రజలకు ఎలాంటి నష్టం ఏర్పడకుండా సాంకేతిక పరంగా అన్ని చర్యలు చేపడతామని పరిశ్రమలో వారు తయారు చేసే ఉత్పత్తుల గురించి క్షుణ్ణంగా వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక రైతులు, విద్యావంతులు, యువకులతో పాటు ఎన్జీవోలు, పర్యావరణ పరిరక్షణ సామాజిక కార్యకర్తలు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలు అనాగరికం, చట్టరిత్యా నేరం

-డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ యు.వెంకటరమణ



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ యు.వెంకటరమణ

ఉరవకొండ, జూలై 1 ప్రభాతవార్త

బాల్య వివాహాలు అనాగరికం, చట్టరిత్యా నేరమని డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ యు.వెంకటరమణ అన్నారు. పి.కౌకుంట్ల పీహెచ్‌సీ ఆధ్వర్యంలో డాక్టర్ లక్ష్మిచందన పర్యవేక్షణలో మంగళవారం మండల పరిధిలోని బూదగవి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు బాల్య వివాహాలు, లింగ వివక్ష, లింగ నిష్పత్తి, టీనేజ్ గర్భం, కీటక జనిత వ్యాధులపై అవగాహన కల్పించారు. యు.వెంకటరమణ మాట్లాడుతూ మగ పిల్లవాడే వారసుడు, వంశోద్ధారకుడన్న మూఢ నమ్మకాన్ని విడనాడాలన్నారు. అపోహాల కారణంగా స్త్రీల నిష్పత్తి గణనీయంగా తగ్గిపోతోందని, దీనికి తోడు గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షలుచేసి ఆడబిడ్డలని తేలితే గర్భంలోనే చంపేస్తున్నారని ఇది చట్టరిత్యా శిక్షార్హమైన నేరమన్నారు. బాల్య వివాహాలవల్ల చదువుపాడై, టీనేజ్ ప్రెగ్నెన్సీతో అనారోగ్య సమస్యలు ఎదురై తల్లి, బిడ్డ అనారోగ్య సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుందని ఒక్కో సమయంలో మాతా శిశు మరణాలు సంభవిస్తాయన్నారు. కీటక జనిత వ్యాధులూన మలేరియా, డెంగ్యూ రాకుండా దోమల నివారణకు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయభాస్కర్‌రెడ్డి, సీహెచ్‌వో అరుణకుమారి, ఎంపీహెచ్‌ఈవో గోవిందు, ఆరోగ్య సహాయకులు ప్రసాద్‌రావు, ఎంఎల్‌హెచ్‌పీ ప్రియాంక, ఏఎన్ఎం షబానా, అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు మల్లమ్మ, లాల్‌బీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఎఫ్‌పీ షాపును సందర్శించిన కలెక్టర్



మహిళకు నిత్యవసరాలను పంపిణీ చేస్తున్న కలెక్టర్

ఉరవకొండ, జూలై 1 ప్రభాతవార్త

మండల పరిధిలోని వెలిగొండ గ్రామంలోని ఎఫ్‌పీ షాపును మంగళవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్ సందర్శించారు. ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులకు ఆయన బియ్యం, ఇతర నిత్యవసరాలను పంపిణీ చేశారు. రేషన్ షాపు పరిధిలో ఎన్ని కార్డులున్నాయి, అందులో 65 సంవత్సరాల వయసు పైబడి వయోవృద్ధులు, మంచానికి పరిమితమైనవారు, దివ్యాంగులు ఎంత మంది ఉన్నారు, వారికి నెలానెలా ఇంటి వద్దకే రేషన్ పంపిణీ చేస్తున్నారా అని డీలర్ వై.చెన్నకేశవులుతో ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డు మాజీ ఛైర్మెన్ దేవినేని పురుషోత్తం, మాజీ సర్పంచ్ మేకల తిప్పన్న, నాయకులు మేకల సిద్దప్ప, వై.కుమార్‌స్వామి, టీడీపీ లీగల్ సెల్ ప్రతినిధి అడ్వకేట్ వై.చిన్నరాయుడు, వై.భార్గవ్‌రాముడు, వై.ధనుంజయ, జి.లాలుస్వామి, జి.పవన్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో సర్పంచ్ భర్త మృతి

కళ్యాణదుర్గం టౌన్, జూలై 01, ప్రభాతవార్త



హనుమంత రాయుడు (ఫైల్ ఫోటో)



ప్రమాదస్థలిని పరిశీలిస్తున్న తలారిరంగ య్య

కళ్యాణదుర్గం పట్టణ సమీపంలోని రింగ్ రోడ్ మల్లాపురం క్రాస్ వద్ద మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో బోయలపల్లి సర్పంచ్ దుర్గమ్మ భర్త హనుమంతరాయుడు (45) అక్కడికక్కడే మృతి చెందాడు. వివరాల్లోకి వెళితే పట్టణంలోని శ్రీనివాస కళ్యాణ మండపం నందు జరుగుతున్న వైఎస్ఆర్ సీపీ విస్తృత స్థాయి సమావేశానికి ఆయన హాజరయ్యేందుకు ద్విచక్ర వాహనంలో వెళ్తుండగా మల్లాపురం క్రాస్ సమీపంలో ద్విచక్ర వాహనాన్ని లారీ ఢీకొట్టడంతో తలకు తీవ్ర గాయాలయ్యాయి. దీంతో ఆయన అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. లారీ డ్రైవర్ పరారీలో ఉన్నట్లు సమాచారం. ఘటనా స్థలాన్ని పరిశీలించిన పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నారు. మృతునికి భార్య కుమారుడు ఉన్నట్లు తెలుస్తోంది. విషయం తెలుసుకున్న కళ్యాణదుర్గం వైసీపీ సమన్వయకర్త తలారి రంగయ్య, ఉమామహేశ్వర నాయుడు, తిప్పేస్వామి ఇతర వైసీపీ నాయకులు ఘటన స్థలానికి చేరుకుని మృతుని కుటుంబ సభ్యులను ఓదార్చారు.సర్పంచ్ భర్త మృతి పట్ల వారు నాయకులు సంతాపం వ్యక్తం చేశారు.

# మండల కన్వీనర్‌గా మోహన్ రెడ్డి

డి. హిరెహాళ్, జులై 1, ( ప్రభాతవార్త)



పాటిల్ మోహన్ రెడ్డి

తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ గా అధిష్టానం పాటిల్ మోహన్ రెడ్డిని నియమించడం జరిగింది. మంగళవారం రాయదుర్గం పట్టణంలోని తెలుగుదేశం కార్యాలయంలో ఎమ్మెల్యే, ప్రభుత్వం కాలవ శ్రీనివాసులు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యకర్తలు, నాయకుల సమావేశంలో అభిప్రాయ సేకరణ అనంతరం పాటిల్ ను తెదేపా మండల కన్వీనర్ గా ఎంపిక చేశారు. గతంలో పార్టీ సంస్థాగత కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ ఆటో నాయకులకు, ఇటు కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం కు కృషి చేయడంతో ఆయనను ఈ పది వివరించిందని తెదేపా నాయకులు, కార్యకర్తలు తెలిపారు. మండల పరిధిలోని తెదేపా నాయకులు, కార్యకర్తలతో పాటు మిత్రులు, శ్రేయోభిలాషులు, బంధు వర్గం, గ్రామస్థాయి కమిటీల అధ్యక్షులు, సభ్యులు, మండల స్థాయి అధికారులు, సిబ్బంది, సచివాలయ సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

# డాక్టర్ వృత్తి ఎంతో గొప్పది

ప్రేమ సేవతోనే వైద్యం చేయాలి



డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలుపుతున్న వైద్యులు

కనేకల్లు జూలై 01 ప్రభాతవార్త

అన్ని వృత్తంలో కల్లా డాక్టర్ వృతి ఎంతో పవిత్రమైనదని ప్రేమతోనూ సేవతోను రోగులకు సేవ చేయాలని డాక్టర్ మమ్మద్ షరీఫ్ అన్నారు. డాక్టర్స్ డే సందర్భంగా కనేకల్ పట్టణం నందు ప్రభుత్వ ఆసుపత్రిలో మంగళవారం వైద్య అధికారులు సిబ్బందితో కలిసి డాక్టర్స్ డే ను ఘనంగా నిర్వహించారు. డాక్టర్లు ఒకరికొకరు డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మహ్మద్ షరీఫ్ ,డాక్టర్ నిరీష , డాక్టర్ రాజు, డాక్టర్ హర్ష మరియు మిగతా స్టాఫ్ నర్సులు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# తెలవారగనే ఇంటి వద్దకే పెన్షన్



పెన్షన్లు పంపిణీ చేస్తున్న ఇన్‌చార్జ్ ఎంపిడిఓ రాజేంద్ర ప్రసాద్

అగళి, జులై 1 ప్రభాతవార్త

వృద్దులకు, దివ్యాంగులకు, ఒంటరి మహిళలకు తెల్లతెల్లవారగానే సంబంధిత అధికారులు ఇంటి వద్దకే వచ్చి పెన్షన్లు పంపిణీ చేయడంపై వృద్దులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇన్‌చార్జ్ ఎంపిడిఓ రాజేంద్ర ప్రసాద్ వృద్దులకు పెన్షన్లు పంపిణీ చేశారు. మండలంలోని సచివాలయ ఉద్యోగులందరూ ఇంటింటికీ వెళ్లి ఉదయం 8-9 గంటలలోపు పెన్షన్ పంపిణీని పూర్తి చేయడంపై పెన్షన్ పొందుతున్నవారు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

గడప గడప కి తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా

# ఎమ్మెల్యే మండల పర్యటన

శెట్టూరు. జులై. 01. ప్రభాతవార్త



కుబేర యాదవ్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఆదేశం మేరకు గడప గడప కి తెలుగుదేశం కార్యక్రమం లో భాగంగా నేడు శెట్టురు మండలం లోని పెరుగుపాళ్యంగ్రామం లో ఉదయం10:00 గంటలకు ములకలేడు గ్రామం లో మధ్యాహ్నం12:00 గంటలకు తిప్పనపల్లి గ్రామం లో మధ్యాహ్నం 01:00 గంటలకు గడప గడప కి తెలుగుదేశం కార్యక్రమం లో కళ్యాణదుర్గం ఎమ్మెల్యే శ్రీ అమిలినేని సురేంద్ర బాబు పాల్గొన్నారు కావున శెట్టురు మండలం లోని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు సర్పంచులు, ఎంపీటీసీ లు,క్లస్టర్ ఇంచార్జ్‌లు, యూనిట్ ఇంచార్జ్‌లు, గ్రామకమిటి అధ్యక్షులు, గ్రామ ప్రధాన కార్యదర్శులు, డీలర్లు,ఫీల్డ్ అస్టెంట్లు, యానిమెటర్లు, బూత్ ఇంచార్జ్ లు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనీ. అఖిలభారత యాదవ జిల్లా అధ్యక్షుడు. మార్కెట్ డైరెక్టర్ కుబేర్ యాదవ్. ఒక ప్రకటనలో తెలియజేశారు

# ఆశావర్కర్ పోస్టులకు దరఖాస్తు చేసుకోండి

అగళి, జులై 1 ప్రభాతవార్త

మండల పరిధిలోని కొమరేపల్లి గ్రామంలో ఆశావర్కర్‌పోస్టు ఖాళీగా ఉందని డాక్టర్ శివానంద తె లిపారు. సదరు పోస్టుకు దరఖాస్తు చేసుకునేవారి వయస్సు 25 సంవత్సరాల నుంచి 45 సంవత్సరాల మధ్య ఉండాలని 10వ తరగతి ఉత్తీర్ణులై ఉండాలని, ఆ ఊరి కోడలై ఉండాలని తెలిపారు. విఎస్ఎన్ఎస్‌కె హెల్త్ కమిటీ అనుమతి కూడా పొందాలని త ఎలిపారు. ఈ పోస్టుకు దరఖాస్తు చేసుకోవడానికి చివరి తేది ఈ నెల 4 అని, పూర్తి చేసిన దరఖాస్తును అగళి పిహెచ్‌సిలో సమర్పించాలని తె లిపారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# విషపూరితమైన నీరు తాగి ॥ గొర్రెలు మృతి

-ప్రాణాపాయ పరిస్థితుల్లో మరికొన్ని గొర్రెలు



విషపూరితమ్ నీరు తాగి చనిపోయిన గొర్రెలు

తాడిమర్రి జూలై 1 (ప్రభాతవార్త)

మండల పరిధిలోని పూల ఓబయ్య పల్లి గ్రామానికి చెందిన జానకొండ సురేష్ ఆకులేటి ముత్యాలప్ప గుండ్లమడుగు సూరికి సంబంధించిన గొర్రెల మంద మంగళవారం మధ్యాహ్నం సమయంలో నీళ్లు తాగడానికి గొర్రెల కాపరులు నీటి తొట్టె వద్దకు తీసుకుని వెళ్లారు, అప్పటికే తోట యజమాని తోటకు పిచికారి చేసేందుకు తొట్టెలో మందు కలిపినట్లు తెలియక గొర్రెలను నీరు త్రాగేందుకు వదిలారు. విషపూరితమైన నీరు తాగిన గొర్రెలు అపస్మారక స్థితిలోకి వెళ్లాయి.అందులో 11 గొర్రెలు అక్కడికక్కడే మృతి చెందాయి. మృతి చెందిన గొర్రెల విలువ 22వేల నుంచి 25 వేల వరకు ఉంటుందని గొర్రెల కాపరులు కన్నీరు మున్నీరయ్యారు. అపస్మారక స్థితిలోకి వెళ్లిన గొర్రెలను వెటర్నటి డాక్టర్ యూనస్ తమ సిబ్బందితో చికిత్సలు నిర్వహించారు. అలాగే పిన్నదరి గ్రామంలో పటాన్ బాబా ఫక్రుద్దీన్ అనే వ్యక్తి సంబంధించిన రెండు పొట్టేలు విద్యుత్ షాక్ కు గురై మృతి చెందాయి.వాటి విలువ దాదాపు 40 వేల వరకు ఉంటుందని యజమాని కన్నీరు మున్నీరయ్యారు. నష్ట పోయిన గొర్రెలు కాపరులను ప్రభుత్వము అన్ని విధాల ఆదుకోవాలని వేడుకుంటున్నారు. ఈ సంఘటన తెలుసుకున్న శ్రీ సత్య సాయి జిల్లా కురుబ యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గొంగటి రమేష్ గౌడ్ మరియు జిల్లా ఉపాధ్యక్షులు బ్యాళ్ల చిన్న పార్థసారథి మరియు గ్రామ ప్రజ లు చేరుకుని గొర్రెలు కాపులను ఓదార్చారు.

# పింఛన్లు పంపిణీ చేసిన నాయకులు



పింఛన్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

అమరాపురం జులై 1 ప్రభాతవార్త

మండల పరిధిలోని దేవగానపల్లి గ్రామం నందు మంగళవారం తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు కృష్ణమూర్తి పింఛన్లను వృద్ధులకు అధికారుల సమక్షంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల డీలర్ల సంఘం ఉపాధ్యక్షుడు స్టూడియో హనుమంతు, స్థానిక టిడిపి నాయకుడు టైలర్ రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా అమరాపురం నందు మండల టిడిపి ప్రధాన కార్యదర్శి ఎం నాగరాజు పింఛన్లు పంపిణీ చేపట్టారు. ఇందులో కో క్లస్టర్ కన్వీనర్ చెన్నప్ప పాల్గొన్నారు. కనకనపల్లి గ్రామం నందు తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు క్లస్టర్ కో కన్వీనర్ మంజు తారక్ వృద్ధులకు పింఛన్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా స్థానిక నాయకుడు రామకృష్ణ పాల్గొన్నారు. అగ్రహారం గ్రామంలో క్లస్టర్ కన్వీనర్ నవీన్ కుమార్ పింఛన్లను స్థానిక సర్పంచ్ రామన్న ,ధనుంజయ సమక్షంలో పంపిణీ చేశారు

# ఘనంగా ఎస్‌బిఐ వార్షికోత్సవ వేడుకలు



**భారతీయ స్టేట్ బ్యాంక్ వార్షికోత్సవ సందర్భంగా కేక్ కట్ చేస్తున్న అధికారులు**

తాడిమర్రి జూలై 1 (ప్రభాతవార్త)

మండల కేంద్రంలో మంగళవారంభారతీయ స్టేట్ బ్యాంక్ 70,వ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. బ్రాంచ్ మేనేజర్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో రైతులు ఖాతాదారులు, బ్యాంకు ఉద్యోగుల సమక్షంలోకేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మేనేజర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ భారతీయ స్టేట్ బ్యాంక్ గత 70 సంవత్సరాలుగా పారిశ్రామికవేత్తలు, రైతులు, వ్యాపారుల తోపాటు సామాన్య ప్రజలకు విశేష సేవలందిస్తూ ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుందని అన్నారు. ప్రతి ఒక్కరూ బ్యాంకు అందించే సేవలను పతకాలను సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ గణేష్, అకౌంటెంట్ ప్రవీణ్, క్యాష్ అధికారిని శాంతి తో పాటు సిబ్బంది చింతలయ్య, రామాంజనేయులు,మాజీ డీలర్ ఆదినారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ ఫిట్టర్ కు సన్మానం



సన్మానం చేస్తున్న దృశ్యం

అమరాపురం జూలై 1 ప్రభాతవార్త

అమరాపురం ఎంపీడీవో కార్యాలయం నందు అమరాపురం గ్రామపంచాయతీ వాటర్ ఫిట్టర్ గా విధులు4 నిర్వహిస్తు పదవి విరమణ పొందిన దేన్యానాయక్ దంపతులకు మంగళవారం ఎంపీపీ ఈరన్న, మండల పరిపాలన అధికారి ఆరాధ్య, ఈ ఓ ఆర్ డి సుధాకర్, ఉపాధి హామీ ఎపిఒ శివన్న తదితరుల సమక్షంలో ఘనంగా సన్మానం చేశారు. అమరాపురం నందు దాదాపు ఆరు సంవత్సరాలు విధులు నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ సిబ్బంది ఆయనను ఘనంగా సన్మానం చేశారు. ఆయన చేసిన సేవలను కొనియాడారు.

# లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో వైద్యులకు సన్మానం

ఉరవకొండ, జూలై 1 ప్రభాతవార్త

అన్ని వృత్తులలోకి వైద్య వృత్తి ఉంతో పవిత్రమైనదని తల్లి జన్మనిస్తే వైద్యులు పునర్జన్మనిస్తారని అందుకే వారిని వైద్యో నారాయణో హరి అని పెద్దలు చెప్పారని ఉరవకొండ లయన్స్‌క్లబ్ అధ్యక్షులు బి.లక్ష్మినారాయణ, కార్యదర్శి కె.వేదమూర్తి, కోశాధికారి డాక్టర్ ఎస్.హర్షవర్ధన్ పేర్కొన్నారు. జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం పట్టణంలోని లయన్స్ క్లబ్ స్టడీ, యోగ కేంద్రంలో నిర్వహించిన జాతీయ వైద్యుల దినోత్సవంలో ప్రభుత్వాసుపత్రి వైద్యులు డాక్టర్ గంగాధర్, డాక్టర్ అర్జున్, దంత వైద్యులు డాక్టర్ హర్షవర్ధన్‌లకు శాలువాకప్పి పూలమాలలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు వై.ప్రభాకర్‌నాయుడు, కొమ్మసాని బాలచంద్ర, జి.కె.శ్రీధర్, టెక్కె నజీర్‌సాబ్, బి.గంగాధర్, రెడ్డిమాసి సత్యనారాయణ, టి.గణేష్‌బాబు, ప్యాపిలి జయన్న, సప్తగిరి మల్లికార్జున,హెచ్.జాబీర్, సి.నాగేశ్వరరావు, ఎం.సి.జయకృష్ణ, బి.శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## పల్లెబాట కార్యక్రమం ద్వారా ప్రజల్లోకి వెళ్దాం

- ఎమ్మెల్యే అమిలిని నేని సురేంద్ర బాబు



పల్లెబాట కరపత్రాలను విడుదల చేస్తున్న ఎమ్మెల్యే సురేంద్ర బాబు

కళ్యాణదుర్గం టౌన్, జూలై 01, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్‌లో సీఎం చంద్రబాబు నాయుడు సారథ్యంలో కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను జులై 2 నుంచి పల్లెబాట కార్యక్రమం ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు నాయకులకు, కార్యకర్తలకు సూచించారు. కళ్యాణదుర్గం పట్టణంలోని టిడిపి ప్రజా వేదికలో మంగళవారం ఎమ్మెల్యే సురేంద్ర బాబు పల్లెబాట కార్యక్రమం పై అవగాహన కల్పించేందుకు మండలాల నాయకులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కన్వీనర్లు, క్లస్టర్ యూనిట్ ఇన్ ఛార్జ్ లు ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను, అభివృద్ధిని ప్రజలకు వివరించాలని తెలియజేశారు. అనంతరం పల్లెబాట కరపత్రాలను నాయకులతో కలిసి ఎమ్మెల్యే విడుదల చేశారు .ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## మాజీ గ్రామ కమిటీ అధ్యక్షుడుని పరామర్శించిన ఎమ్మెల్యే అమిలినేని



టిడిపి మాజీ గ్రామ కమిటీ అధ్యక్షుడునీ పరామర్శిస్తున్న ఎమ్మెల్యే

కళ్యాణదుర్గం రూరల్ జూలై 1 ప్రభాతవార్త

మండల పరిధిలోని పాలవాయి గ్రామానికి చెందిన టీడీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు బోయ లక్ష్మీనారాయణకు ఆరోగ్యం బాగోలేదని తెలుసుకుని మెరుగైన వైద్యం కోసం సూపర్ స్పెషల్ ఆపత్రికి రెఫర్ చేసి కొంత ఆర్థిక సాయాన్ని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు అందించి ఆరోగ్యం జాగ్రత్తగా చూసుకోవాలని తెలిపారు.. గ్రామంలో ఉన్న హై స్కూల్ నందు కిటకీలు దెబ్బతిన్నాయని, అలాగే ఫ్లోరింగ్ కూడా అధ్వాన్నంగా ఉందని బాగు చేయించాలని వినతిపత్రం అందజేశారు.. తప్పకుండా బాగు చేయిస్తానని హామీ ఇచ్చారు..ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు తో పాటు టీడీపీ సీనియర్ నాయకులు మోరేపల్లి మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

## రోగుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించే వారిపై చర్యలు తీసుకోవాలి

కళ్యాణదుర్గం టౌన్, జూన్ 01, ప్రభాతవార్త



వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గం పట్టణంలో సామాజిక ఆరోగ్య కేంద్రంలో రోగుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఎఫ్ఎన్ఓ పై చర్యలు చేపట్టాలని సిపిఎం నాయకులు మెడికల్ ఆఫీసర్ ప్రసన్నభారతి కు మంగళవారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అచ్యుత్ ప్రసాద్ మాట్లాడుతూ నియోజకవర్గంలో నిత్యం వందలాది మంది ఆసుపత్రికి వచ్చే రోగులకు సరైన వైద్య సేవలు అందించకుండా రోగుల పట్ల అసభ్యంగా,నిర్లక్ష్యంగా మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చిన రోగి బంధువుల చేత గాయాలను శుభ్రపరచుకోండి అని మాట్లాడిన సిబ్బంది పై తక్షణమే చర్యలు తీసుకోవాలని భవిష్యత్తు లో ఇలాంటివి పునరావృతం కాకుండా చూడాలని మెడికల్ ఆఫీసర్ ను కోరారు.కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి శోము తదితరులు పాల్గొన్నారు.

## మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తాం



గ్రామసభ దృశ్యం

బ్రహ్మ సముద్రం జులై 01 ప్రభాతవార్త

బ్రహ్మసముద్రం మండల పరిధి లోని సంతేకొండాపురం సచివాలయంలో ఈరోజు సర్పంచ్ మల్లెల వనిత మల్లి ఆధ్వర్యంలో గ్రామ సభ ఏర్పాటు చేసి మూడు గ్రామాల లో తాగునీటి, పారిశుద్ధ్యము, వీధి దీపాల నిర్వహణ తది తర వాటిపై గ్రామ ప్రజలతో కలసి సమావేశం నిర్వహించారు ప్రభుత్వం నుండి వచ్చే వృద్ధి సంక్షేమ పథకాల గురించి అందనివారు ఏవైనా సమస్యలు ఉన్నయెడల సచివాలయం కు వచ్చి తమయొక్క సమస్యలు పరిష్కరించుకోవాలని తెలియజేశాము ఈ కార్యక్రమంలో సర్పంచ్ మల్లెల వనిత పంచాయతీ కార్యదర్శి అనిత యమ్ ఎల్ హెచ్ పి సల్మా సచివాలయ సిబ్బంది ఝాన్సీ, నిర్మల, లలిత, ముజాహిద్ ముజాహిద్,అభిషేక్, ప్రియాంక నాయకులు ఓబులేష్ శ్రీరాములు నరసింహ చెన్నమల్ల లక్ష్మన్న గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## అనారోగ్యంతో టీడీపీ మహిళ నాయకురాలు మృతి

- మృతదేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు



మృతదేహానికి ఎమ్మెల్యే సురేంద్రబాబు నివాళులర్పిస్తున్న దృశ్యం

కంబదూరు, జూలై 01, ప్రభాతవార్త

కంబదూరు మండలం కొత్తమిద్దల గ్రామానికి చెందిన టిడిపి మహిళ నాయకురాలు నాదేండ్ల సరస్వతమ్మ మంగళవారం తెల్లవారుజామున అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న కళ్యాణదుర్గం ఎమ్మెల్యే ఆమిలినేని సురేంద్రబాబు స్థానిక నాయకులతో కలిసి సర్వస్వతమ్మ మృతదేహానికి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే ఓదార్చుతూ ధైర్యం కల్పించారు. కుటుంబ సభ్యులకు తెలుగుదేశం పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట కరణం రామ్మోహన్ చౌదరి , రామాంజనేయులు ,అమిలినేని లక్ష్మీనారాయణ, గాజుల శ్రీరాములు మార్కెట్ యార్డ్ చైర్మన్ గోళ్ల లక్ష్మీదేవి రమేష్, నాగరాజు తిమ్మరాయుడు తదితరులు ఉన్నారు.

## ఎన్నికల ముందు హామీలు గెలిచాక పంగనామాలు చంద్రబాబు నైజం

- చంద్రబాబు మోసాలపై గడపగడపకు రీ కాల్ చంద్రబాబు మ్యానిఫెస్టో
- కళ్యాణదుర్గంలో వై సిపి విస్తృతస్థాయి సమావేశం




చంద్రబాబు రీకాల్ మేనిఫెస్టో పోస్టర్లను విడుదల చేస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గం, జూలై 1 ప్రభాతవార్త

సమయంలో ప్రజలను మభ్యపెడుతూ హామీలు ఇవ్వడం, గెలిచాక ఇచ్చిన హామీలను మరిచిపోవడం చంద్రబాబు నైజమని, ఆయన జీవితమంతా మోసాలమయమని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి విమర్శించారు. మంగళవారం కళ్యాణదుర్గం పట్టణంలో సమన్వయకర్త తలారి రంగయ్య ఆధ్వర్యంలో కార్యకర్తల విస్తృత సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ సంవత్సర పాలన పూర్తి చేసుకున్న టిడిపి కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని, ఈ వైఫల్యాలను ఎండ కట్టేందుకు రీ కాల్ చంద్రబాబు మేనిఫెస్టో కార్యక్రమాన్ని నిర్వహించి గడపగడపకు వైసిపి కార్యక్రమం ద్వారా ప్రజలలో చైతన్యం తీసుకువచ్చేందుకు కార్యకర్తలు సమాయత్తం కావాలని పిలుపునిచ్చారు. కళ్యాణదుర్గం నియోజకవర్గంలో బిటిపికుందుర్తి బ్రాంచ్ కెనాల్ నిర్మించి 114 చెరువులకు సాగునీరు అందిస్తామని ఇచ్చిన హామీ సంవత్సరం పూర్తి అయ్యాక కూడా ప్రారంభం కాలేదన్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి పాలనలో కళ్యాణదుర్గం నియోజకవర్గంలో అనేక కార్యక్రమాలు అమలు జరిగాయని గుర్తు చేశారు. ప్రజా సమస్యలపై పోరాడితే అక్రమ కేసులు పెట్టి వేదిస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో అంబేద్కర్ రాజ్యాంగం కాకుండా రెడ్ బుక్కు రాజ్యాంగం నడుస్తోందని అన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజలకు సంక్షేమ పథకాలను అందించడంలో పోటీ పడితే కూటమి ప్రభుత్వం అవినీతిలో పోటీ పడుతున్నారన్నారు. ఆర్ డి టి సంస్థ ఎఫ్ సి ఆర్ ఏ రెన్యువల్ కోసం తలారి రంగయ్య పాదయాత్ర ముగిసేలోగా రెన్యువల్ జరుగు తుందని గొప్పలు చెప్పారని అన్నారు. ప్రతిపక్షంలో ఉన్న పార్టీ కోసం కష్టపడి పనిచేసే కార్యకర్తలు ఎప్పుడూ గుర్తింపు ఉంటుందని పేర్కొన్నారు. గడపగడపకు చంద్రబాబు మేనిఫెస్టో కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లాలని తెలిపారు. అనంతరం మేనిఫెస్టో పోస్టల్లను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి సీనియర్ నేత ఉమామహేశ్వర నాయుడు, రాష్ట్ర కార్యదర్శి బోయ తిప్పేస్వామి, మండల కన్వీనర్ గోళ్ళ సూరి, మహిళా నాయకురాలు చందనా శివాజీ, వివిధ మండలాల నుండి వచ్చిన వైసీపీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## జగన్ 2.0లో కార్యకర్తలకు పెద్దపీట

- చంద్రబాబు మోసాలను ప్రతి గడపకు తీసుకెళ్లాలి
-విస్తృతస్థాయి సమావేశంలో రాష్ట్ర నాయకులు సతీష్‌రెడ్డి



కార్యక్రమంలో మాట్లాడుతున్న సతీష్‌రెడ్డి

గుంతకల్లు, జూలై 1 ప్రభాతవార్త

మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 2.0లో కార్యకర్తలకు అత్యంత ప్రాధాన్యత వుంటుందని వైసిపి రాష్ట్ర నాయకులు సతీష్‌రెడ్డి అన్నారు. మంగళవారం కొనకొండ్ల రోడ్డులోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశంలో సతీష్‌రెడ్డి పాల్గొన్నారు. మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ సమన్వయకర్త వై.వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ చంద్రబాబు మోసాలపై మాట్లాడితే వైసిపి కార్యకర్తలపై కేసులు బనాయిస్తున్నారని ఆరోపించారు. అక్రమ కేసులకు వైసిపి నాయకులు, కార్యకర్తలు భయపడేదిలేదన్నారు. ఎన్నికలకు ముందు సూపర్ సిక్స్ అని చెప్పి చంద్రబాబు రాష్ట్ర ప్రజలను మోసం చేశారని విమర్శించారు. సూపర్ సిక్స్‌లో ప్రధాన హామీ అయిన రైతులకు గిట్టుబాటు ధర ఊసేలేదని ఎద్దేవా చేశారు. సామాజిక పెన్షన్లు పెంచి 4 వేలు ఇస్తున్నామంటున్న కూటమి ప్రభుత్వం ఒక్క కొత్త పెన్షన్ అయినా మంజూరు చేసిందా అని ప్రశ్నించారు. ప్రతిపక్షాలు ఆందోళనలు చేస్తే గాని అమలు చేయని తల్లికి వందనానికి 13 వేల కోట్లు అవసరం కాగా, కేవలం 8 వేల కోట్లు మాత్రమే కేటాయించారని గుర్తు చేశారు. గుంతకల్లులో అభివృద్ధి శూన్యమన్న సతీష్‌రెడ్డి త్వరలోనే కూటమి ప్రభుత్వం ప్రజాగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. అంతకుముందు జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, పరిశీలకులు నరేష్‌కుమార్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డిలు మాట్లాడుతూ ఇచ్చిన హామీలను అమలు చేయలేక ప్రశ్నించిన వారిని భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేసేదాకా ప్రజల పక్షాన పోరాడుతామన్నారు. నాయకులు, కార్యకర్తలు మనోధైర్యాన్ని కోల్పోకుండా ముందుకెళ్లాలని పిలుపునిచ్చారు. అనంతరం "ఒక ఇంటికి బాబు గారు ఇంకా ఎంత బాకీ పడ్డాడో" అనే కార్యక్రమంపై కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. గడపగడపకు బాబు మోసాలను ప్రజలకు వివరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మాజీమంత్రి శైలజానాథ్, వైసిపి జిల్లా ఉపాధ్యక్షురాలు నైరుతిరెడ్డి, నాయకులు చిన్నబాబు, మాజీ మున్సిపల్ చైర్మన్ జింకల రామాంజనేయులు, పామిడి వీర, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు ఖలీల్, రాము, గుత్తి, పామిడి మండలాల జెడ్పిటిసిలు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

## సామాజిక భద్రత ప్రభుత్వ లక్ష్యం




పింఛను పంపిణీ చేస్తున్న దృశ్యం

డి. హిరెహాళ్, జులై 1, ( ప్రభాతవార్త )

సామాజిక భద్రత లక్ష్యంగా తమ ప్రభుత్వం పాలనలో ముందుకు సాగుతోందని రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ నాగలి రాజు తెలిపారు. మంగళవారం ఉదయం ఆయన డి. హిరెహాళ్ మండల కేంద్రంలో సచివాలయ సిబ్బంది, తెదేపా నాయకులు, కార్యకర్తలతో కలిసి అవ్వ, తాతలకు, విభిన్న ప్రతిభావంతులకు సామాజిక భద్రత పింఛన్లను పంపిణీ చేశారు. మండల కేంద్రంలో ఒకటవ సచివాలయ పరిధిలో కార్యదర్శి వెంకటరమణ మైనారిటీ యువకుడు ఖాసింపిరాతో కలిసి అవ్వ, తాతలకు, విభిన్న ప్రతిభావంతులకు పింఛన్లు అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ మాట్లాడుతూ సామాజిక భద్రతతో పాటు, ప్రజా సమస్యల పరిష్కారం కు తమ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నిష్పక్షపాతంగా ముందుకు సాగుతున్నారని ఆయన పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చడంలో తమ కూటమి ప్రభుత్వం ఎనలేని కృషి చేస్తుందని అందుకు నిదర్శనం సామాజిక భద్రత పింఛన్లతోపాటు తల్లికి వందనం, 65 ఏళ్ల వృద్ధులు, మంచానికి పరిమితమైన వారు, వికలాంగులకు ఇంటి వద్దకే రేషన్ సరుకులు పంపిణీ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ప్రతినెల ఒకటవ తారీకు నాడే సామాజిక భద్రత పింఛన్లు పంపిణీ చేయడంతో అవ్వతాతలతో పాటు విభిన్న ప్రతిభావంతులు, మంచానికి పరిమితమైన వారు ఎంతో ఆనందంగా ఉంటున్నారని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు.

## ఘనంగా జాతీయ వైద్యుల దినోత్సవం




డాక్టర్‌ను సన్మానిస్తున్న దృశ్యం

గుత్తి, జూలై 1 ప్రభాతవార్త

పట్టణంలో మంగళవారం జాతీయ వైద్యుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్, గుత్తి కోట సంరక్షణ సమితి, పెన్షనర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో వైద్యులను ఘనంగా సత్కరించారు. లయన్స్ క్లబ్ గవర్నర్ విరూపాక్షిరెడ్డి ఆధ్వర్యంలో వైద్యాధికారి డాక్టర్ యల్లప్పను సత్కరించారు. గుత్తి కోట సంరక్షణ సమితి నాయకులు విజయభాస్కర్ చౌదరి ఆధ్వర్యంలో ప్రభుత్వ వైద్యులను సత్కరించారు. పెన్షనర్ల సంఘం నాయకులు కుళ్లాయిబాబు, శామ్యూల్ ఆధ్వర్యంలో డాక్టర్ కృష్ణప్రసాద్‌ను సత్కరించారు.

## డెంగ్యూ వ్యాధి పట్ల అవగాహన

గుత్తి, జూలై 1 ప్రభాతవార్త



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

దోమల ద్వారా వ్యాపించే ప్రాణాంతక డెంగ్యూ వ్యాధి పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగివుండాలని బేతాపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ప్రవీణ్ సూచించారు. మంగళవారం మండలంలోని బసినేపల్లి గ్రామంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వ్యాధి లక్షణాలను వివరించారు. వ్యాధి ప్రబలకుండా తీసుకోవాల్సి న జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ అధికారి ప్రభాకర్, మలేరియా యూనిట్ అధికారి లాజరస్, ఆంజనేయులు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## లయన్స్‌క్లబ్ నూతన కమిటీ ఏర్పాటు

గుత్తి, జూలై 1 ప్రభాతవార్త



మహబూబ్‌బాష

గుత్తి మండల లయన్స్‌క్లబ్ నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఏర్పాటైంది. కమిటీ నూతన అధ్యక్షుడిగా షేక్‌మహబూబ్‌బాషా, కార్యదర్శిగా శివశంకర్, కోశాధికారిగా తిరుపతయ్యలను ఎన్నుకున్నారు. అదేవిధంగా గుత్తి ఫోర్ట్ క్లబ్ అధ్యక్షునిగా హనుమేష్‌రెడ్డి, కార్యదర్శిగా వెంకటేశ్వర్లురెడ్డి, కోశాధికారిగా శంకర్‌నారాయణగుప్తాలను ఎన్నుకున్నారు. సామాజిక సేవా దృక్పథంతో తాము కృషి చేస్తామని ఈ సందర్భంగా నూతన కమిటీ పేర్కొంది.

## చిరుత దాడిలో గాడిద మృతి




మృత కళేబరాన్ని దహనం చేస్తున్న అధికారులు
మృతి చెందిన గాడిదను పరిశీలిస్తున్న అధికారులు

వజ్రకరూరు జూలై 1 ప్రభాతవార్త

మండలంలోని కడమలకుంట గ్రామంలోని పొలాల్లో చిరుత పులి గాడిద పై దాడి చేసిన ఘటన మంగళవారం కలం సృష్టించింది. బాధితుడు చాకలి వెంకటేశ్వర్లు తెలిపిన వివరాలు ప్రకారం... ఆయన పొలంలో రేకుల షెడ్డు వేసుకొని అక్కడే గొర్రెల మందను మేపుకుంటూ వాటితోపాటు ఆవులు గాడిదలు మేపుతూ జీవనం సాగిస్తున్నాడు. సోమవారం అర్ధరాత్రి దాటిన తర్వాత సుమారు ఒంటిగంట ప్రాంతంలో గొర్రెల ముందు నుంచి అరుపులు వినిపించడంతో బయటికి వచ్చి చూశాడు. గాడిదపై చిరుత పులి దాడి చేయడానికి గమనించి పెద్దగా కేకలు వేసి కుటుంబ సభ్యులతో కలిసి గట్టిగా అరుస్తూ చిరుతపై రాళ్లు విసిరారు. వారి శబ్దాలకు గాడిదను వదిలి మందపై పడి మేక పిల్లనునోట కరుచుకొని వెళ్ళిపోయింది. ఉదయాన సమీప రైతులకు తెలపడంతో వారు విషయాన్నిఅధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఘటన స్థలానికి చేరుకున్న అటవీ శాఖ అధికారి సతీష్, అనిమల్ హస్బెండరీ అసిస్టెంట్ వెంకటేష్ లు పరిసర ప్రాంతాలను, కళేబరాన్ని, అడుగుజాడలను పరిశీలించారు. అనంతరం కలేబరాన్ని కాల్చివేశారు. చిరుత పులి సంచరించకుండా చర్యలు చేపట్టాలని స్థానిక రైతులు అధికారులను కోరారు.

## రైతులకు అవగాహన సదస్సులు




రైతులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

గుత్తి, జూలై 1 ప్రభాతవార్త

మండలంలోని తొండపాడు, జక్కలచెరువు గ్రామాల్లో మంగళవారం రైతులకు పొలం పిలుస్తోంది కార్యక్రమం మేరకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడిఏ వెంకటరాముడు ఖరీఫ్ సీజన్‌లో రైతులు తీసుకోవాల్సి న వ్యవసాయం పట్ల జాగ్రత్తలను వివరించారు. అదేవిధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న సంక్షేమ పథకాలు, ఇన్సూరెన్స్ వివరాల గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఓ ముస్తాక్‌అహ్మద్, ఉద్యానవన శాఖ అధికారి మిత్రవింద, మల్లిక, తదితరులు పాల్గొన్నారు.

## గుత్తి సిఎస్‌డిటిగా ప్రవీణ్‌కుమార్

గుత్తి, జూలై 1 ప్రభాతవార్త



ప్రవీణ్‌కుమార్

గుత్తి మండలం పౌరసరఫరాల శాఖ డిప్యూటి తహశీల్దార్‌గా ప్రవీణ్‌కుమార్ మంగళవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇన్‌చార్జ్‌గా పనిచేస్తున్న సిఎస్‌డిటి సూర్యనారాయణ రెగ్యులర్ డిప్యూటి తహశీల్దార్‌గా స్థానిక కార్యాలయానికి బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో కళ్యాణదుర్గం రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో డిటిగా పనిచేస్తున్న ప్రవీణ్‌కుమార్‌ను గుత్తికి బదిలీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారదర్శకంగా రేషన్‌కార్డు వినియోగదారులకు నిత్యావసరసరుకులు అందేలా విధులు నిర్వహిస్తానని ఆయన పేర్కొన్నారు.

## 14 నెలలుగా పెండింగ్‌లోవున్న జీతాలు చెల్లించండి

ఉరవకొండ, జూలై 1 ప్రభాతవార్త

పేదల సేవ కార్యక్రమంలో పాల్గొనడానికిగాను కలెక్టర్ మంగళవారం మండల పరిధిలోని వెలిగొండ గ్రామంలో పర్యటించగా ఆయన్ను కలిసిన కార్మికులు ఈ మేరకు వినతిపత్రం అందించారు. స్కీమ్‌లో తాము గత 24 సంవత్సరాల నుండి 24 మంది పనిచేస్తున్నామని తమకు 14 నెలలుగా జీతాలు ఇవ్వలేదని మా జీతాల నుండి ఇపీఎఫ్ రికవరీ చేసినప్పటికీ 18 నెలలుగా తమ ఖాతాలకు జమ చేయకపోగా ఇఎస్ఐ కట్టలేదన్నారు. ప్రతినెల 1వ తేదీన జీతాలు ఇచ్చి ఇపీఎఫ్ రెగ్యూలర్‌గా కట్టేలా చర్యలు తీసు కోవాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో కార్మికులు కె.మల్లికార్జున, జె.ఉమాపతి, వై.సాధిక్‌వలి, బి.తిప్పయ్య, ఎం.కొల్లప్ప, సి.కేశవ పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలి

-ఎన్ఆర్ఈజీఎస్ కింద వెలిగొండలో మొక్కలు నాటిన కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్



మొక్కలు నాటుతున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్

ఉరవకొండ, జూలై 1 ప్రభాతవార్త

ప్రతి ఒక్కరూ విరివిగా మొక్కలను నాటి అవి పెరిగి పెద్దవయ్యేలా సంరక్షించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్ అన్నారు. ఉరవకొండ మండల పరిధిలోని వెలిగొండ గ్రామంలో మంగళవారం ఆయన పేదలకు సేవ కార్యక్రమంలో భాగంగా ఎన్టీఆర్ భరోసా ఫించన్లు పంపిణీ చేయడానికి వచ్చిన సందర్భంగా రోడ్డు ప్రక్కన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం కింద మొక్కలను నాటి కూలీలతో మాట్లాడి మీకు రోజుకు ఎంత కూలీ పడుతోందని ఆరా తీశారు. ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్ మాట్లాడుతూ గ్రామంలో ఎక్కడా చెట్లు కనిపించడం లేదని ఇక్కడ ఎక్కువగా మొక్కలు నాటాలన్నారు. చెట్లు ఎక్కువగా ఉన్నపుడే వర్షాలు సంవృద్ధిగా కురిసి భూగర్భజలాలు అభివృద్ధి చెందుతాయని అన్నారు. ఈ కార్య క్రమంలో వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వేరుశెనగకు కంచె పంటలుగా జొన్న, మొక్కజొన్న, సజ్జ వేసుకోండి

-పొలం పిలుస్తోంది కార్యక్రమంలో కేవీకే శాస్త్రవేత్త, ఏడీఏ, ఏవో



పొలం పిలుస్తోంది కార్యక్రమంలో పాల్గొన్న కేవీకే శాస్త్రవేత్త శిరీష, ఏడీఏ ఎస్.సత్యనారాయణ, ఏవో బి.రామకృష్ణుడు తదితరులు

ఉరవకొండ, జూలై 1 ప్రభాతవార్త

వేరుశెనగ పంటకు కంచె పంటలుగా జొన్న, మొక జొన్న, సజ్జ పంటలను వేసుకోవాలని తద్వారా రసం పీల్చే పురుగులైన పచ్చదోమ, తెల్లదోమలను నివారించవచ్చని కళ్యాణదుర్గం కేవీకే శాస్త్రవేత్త శిరీష, ఏడీఏ ఎస్.సత్యనారాయణ, ఏవో బి.రామకృష్ణుడు సూచించారు. మండల పరిధిలోని రాకెట్ల, ఇంద్రావతి గ్రామాల్లో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించి ఖరీఫ్ పంట కాలంలో సాగైన వేరుశెనగ పంటను పరిశీలించారు. అనంతరం రైతులతో ముఖాముఖి నిర్వహించి పంటల సాగుకు సంబంధించి సమస్యలను అడిగి తెలుసుకొని పలు సూచనలు చేశారు. వేరుశెనగ పంటలో అంతర్ పంటగా కందిని 16 సాళ్లకు ఒకటి చొప్పున వేసుకోవాలన్నారు. రైతులు వేరుశెనగ విత్తడానికి ముందు ట్రైకోడెర్మా విరిడి మందుతో విత్తన శుద్ధి చేసుకోవాలన్నారు. వేరుశెనగలో మచ్చ తెగులు నివారణకు కాంటాక్ట్ ప్లస్ అనే మందును 2ఎంఎల్ ఒక లీటరు చొప్పున కలిపి పిచికారి చేసుకోవాలన్నారు. యంత్ర పరికరాలకు రాయితీ, పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ గుర్చి అవగాహన కల్పించారు. వేరుశెనగ, పత్తి, ఆముదం వంటి పంటలకు బీమా సౌకర్యం ఉన్నందున రైతులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వాతావరణ ఆధారిత బీమాకు వేరుశెనగకు ఎకరానికి 640 రూపాయలు, పత్తికు 1140 రూపాయలు, దిగుబడి ఆధారిత బీమా కింద కందికు 80 రూపాయలు, మొక జొన్నకు 132 రూపాయలు, ఆముదంకు 80 రూపాయలు ప్రీమియం చెల్లించాల్సి ఉంటుందని అగ్రికల్చర్ ఇన్సూరెన్స్ ఇండియా లిమిటెడ్ కంపెనీ ప్రతినిధి శ్రీనివాస్ వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌బీకే సిబ్బంది, టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా కొనసాగుతున్న మోహర్రం వేడుకలు

ఉరవకొండ, జూలై 1 ప్రభాతవార్త



పట్టణంలోని కొలువుదీరిన ప్రసిద్ధ పెద్దలాలుస్వామి పీర్లు

హిందూ ముస్లింలు సమైఖ్యంగా జరుపుకునే మోహర్రం (పీర్ల పండుగ) వేడుకలు ఉరవకొండ ప్రాంతంలో అంగరంగ వైభవంగా భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. యుద్ధంలో మృతిచెందిన (షహీద్) అమరవీరులకు గుర్తుగా నిర్వహించే మోహర్రం పండుగ వేడుకల్లో భాగంగా మంగళవారం తెల్లవారుజామున పీర్లను కొలువుదీర్చారు. రెండు రోజులపాటు చిన్న, పెద సరిగెత్తు జరుగనుండగా పెద సరిగెత్తు రోజు పీర్లచావిళ్లవద్ద అగ్నిగుండాలు ఏర్పాటు కానుండగా జన సందోహం కనిపించనుంది. అదేరోజు రాత్రి పీర్లను ఎత్తి ఊరేగింపులు నిర్వహించి తెల్లవారుజామున పీర్ల చావిళ్ల ముందు ఏర్పాటు చేసిన అగ్నిగుండ ప్రవేశం చేసి సాయంత్రం పీర్లన్నింటికి జలధికి తరలించనున్నారు. కాగా కొలువైన పీర్లను భక్తులు పెద్దఎత్తున దర్శించుకొని చదివింపులు నిర్వహిస్తూ మొక్కులు తీర్చుకొంటున్నారు.

## ఘనంగా జాతీయ వైద్యుల దినోత్సవం



వైద్యుల దినోత్సవంలో కేక్ కట్ చేస్తున్న వైద్యాధికారి డాక్టర్ పావని

ఉరవకొండ, జూలై 1 ప్రభాతవార్త

మండల పరిధిలోని రాకెట్ల పీహెచ్‌సీలో మంగళవారం జాతీయ వైద్యుల దినోత్సవం ఘనంగా జరిగింది. పీహెచ్‌సీ సిబ్బంది సమక్షంలో వైద్యాధికారి డాక్టర్ పావని కేక్ కట్ చేయగా అందరూ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌వో నాగరంగయ్య, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్ షఫీ, సూపర్‌వైజర్లు శేఖర్, స్వర్ణలత, సీహెచ్‌వోలు భవాని, హిమబిందు, హెబ్సిబా, భారతి, ఫార్మసీ ఆఫీసర్ మంగమ్మ పాల్గొన్నారు.

## ఫోర్ లైన్ రోడ్డు మంజూరుతో ప్రజల హర్షం

అగళి, జులై 1 ప్రభాతవార్త

కొడికొండ-కర్ణాటక రాష్ట్రం శిర వయా మడకశిర, రొళ్ల, అగళి మీదుగా ఇప్పటికే ఉన్న టూ లైన్ హైవే రోడ్డు ఉంది. ఆ రోడ్డుకు ఎన్‌హెచ్ 544గా ఉంది. సదరు టూ లైన్ రోడ్డును ఫోర్‌లైన్ రోడ్డుగా మారుస్తూ సంబంధిత ఆర్ అండ్ బి శాఖ వారు గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేశారు. గెజిట్ విడుదలై ఫోర్‌లైన్ మంజూరు కావడంతో ఇక్కడి ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రవాణా మార్గం ఎక్కువగా ఉంటే వ్యాపార పరిస్థితులు అనుకూలంగా ఉంటాయని ఈ ప్రాంతం అభివృద్ధి చెందడానికి ఆస్కారం ఉంటుందని, ఈ రోడ్డుమంజూరుకు కృషజ చేసిన ఎమ్మెల్యే ఎంఎస్.రాజు, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామికి ఈ ప్రాంత ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా కూటమి ప్రభుత్వానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి సైతం కృతజ్ఞతలు తెలిపారు.

